వెంకయ్యనాయుడుకు శుభాకాంక్షలు

పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12

ప్రజావాణిలో 29 ఫిర్యాదులు

కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 29 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్సీ అభిలాష తెలిపారు. జోన్ పరిధిలోని మూసాపేట సర్కిల్‌లో 2, కూకట్‌పల్లి సర్కిల్‌లో 1, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 9, గాజులరామారం సర్కిల్‌లో 7, అల్వాల్ సర్కిల్‌లో 0, కూకట్‌పల్లి జోన్‌లో 10 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

–కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12

16 సమస్యలపై ఫిర్యాదులు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13: కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 16 సమస్యలపై ఫిర్యాదులు అందిస్తున్నట్లు డీసీలు మల్లారెడ్డి, నర్సింహ తెలిపారు. ఈ మేరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం సత్వరమే వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ అవసరాలకు చక్కని వేదిక

హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి, రాజేశ్వర్‌రావు

మియాపూర్, ఫిబ్రవరి 12 : కాలనీ ప్రజల అవసరాలు వేడుకల నిర్వహణకు అనువైన వేదికగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ కాలనీ రిక్రియేషన్ సెంటర్‌లో వడ్డేపల్లి నర్సింగరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, సంగీత్‌నగర్ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు తన సొంత నిధులతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రాజేశ్వర్‌రావుతో కలిసి సోమవారం ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దల పేరుతో ఇలాంటి సామాజిక కార్యక్రమానికి ముందుకు రావటం అభినందనీయమని, మిగిలిన వారికి స్ఫూర్తి దాయకమన్నారు. కాలనీ ప్రజలకు సంబంధించిన సభలు సమావేశాలు, వేడుకల నిర్వహణకు హాల్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. తన సీడీపీ నిధులను నుంచి సైతం నియోజకవర్గంలోని పలు కాలనీల్లో కమ్యూనిటీ హాళ్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. హాల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, సంజీవరెడ్డి, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చలో నల్లగొండను జయప్రదం చేయండి

మియాపూర్, ఫిబ్రవరి 12: కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించటాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్‌ఎస్ అధినేత నిర్వహిస్తున్న చలో నల్లగొండ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుంచి వేలాదిగా కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే గాంధీ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సభకు నియోజకవర్గం నుంచి 20 బస్సులతో పాటు వందలాదిగా కార్లలో నల్లగొండకు తరలి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, ఇందుకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించి నీటి హక్కులు సహ ఇతర హక్కులను కాపాడుకుంటామని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేసారు.

☞ చలో నల్లగొండ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ.. ఉద్యమకారుడు మాచర్ల భద్రయ్య ఆధ్వర్యంలో ఓఆర్‌ఆర్ నుంచి నల్లగొండ వరకు పలు ప్రాంతాల్లో వాల్ రైటింగ్స్ ఏర్పాటు చేయించారు. ప్రధాన రహదారులపై ఈ రైటింగ్స్ పార్టీ శ్రేణులకు ఉత్తేజాన్నిస్తున్నాయి.

నిథిమ్ విద్యార్థులను అభినందించిన మంత్రి జూపల్లి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12: గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ అండ్ మేనేజ్‌మెంట్(నిథిమ్) విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఏరాస్మస్ ఫెలోషిప్‌ను దక్కించుకున్నారు. నిథిమ్‌లో బీబీఏ చదువుతున్న డీ.సాయి రష్మిత, ఎన్.సుష్మశ్రీ విడ్జెమ్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్‌లో పర్యాటక, సేవా రంగాలకు చెందిన కోర్సును అభ్యసించనున్నారు. ఫిబ్రవరి నుంచి జూన్ 2024 వరకు ఐరోపా లాట్వియాలోని వాల్మీరా నగరంలో ఈ కోర్సును పూర్తి చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్యదర్శి శైలజా రామయ్యార్ నిథిమ్ విద్యార్థులు డీ.సాయి రష్మిత, ఎన్.సుష్మశ్రీని సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో నిథిమ్ డైరెక్టర్ నిఖిల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేదర్ రెడ్డి పాల్గొన్నారు.

నిథిమ్ విద్యార్థులను అభినందిస్తున్న రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు

జర్నలిస్టు కాలనీ పార్కులో ఐటీ ఉద్యోగుల శ్రమదానం

గౌలిదొడ్డి జర్నలిస్టుకాలనీలోని పార్కులో శ్రమదానం చేసి చెత్త, చెదారాన్ని తొలగిస్తున్న ఐటీ ఉద్యోగులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12: గౌలిదొడ్డి జర్నలిస్టు కాలనీలోని పార్కులో మాదాపూర్ నాలెడ్జి సిటీలోని స్కైవ్యూ టవర్స్‌లో ఉన్న డీబీఎస్ సంస్థ ఐటీ ఉద్యోగులు సోమవారం శ్రమదానం నిర్వహించారు. పార్కులో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా చేశారు. దాదాపు 150 మంది ఉద్యోగులు ఈ శ్రమదానంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. యునైటెడ్ వే హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో డీబీఎస్ సంస్థకు చెందిన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి శ్రమదానంను పోత్సహించేందుకు ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని సంస్థ ప్రతినిదులు పేర్కొన్నారు.

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికకు స్పందన

వివాహ పరిచయ సమాచార పుస్తకాలను ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య కమిటీ సభ్యులు

అల్లాపూర్, ఫిబ్రవరి 12: మోతీనగర్ పరిధిలోని విజేత విద్యాలయ స్కూల్‌లో బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య వెస్ట్ జోన్(బీఎస్‌ఎస్‌ఎస్)అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వివాహ పరిచయ వేదిక–2024కు అపూర్వస్పందన లభించింది. ఈ పరిచయ వేదికలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బ్రాహ్మణులతో పాటు విదేశాల్లో ఉన్న వారితో కలిపి మొత్తం 650 మంది దరఖాసుదారులు నమోదు చేసుకున్నారు. ఇందులో 11 మంది వధూవరుల తరపున వారి తల్లిదండ్రులు ఈ పరిచయ వేదికలో ముఖాముఖి చర్చించి వివాహానికి అంగీకారం కుదుర్చుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా 2024–2027 గాను బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సి.ప్రభాకార్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కూచి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. అనంతరం వివాహ పరిచయ సమాచార పుస్తకాలను దరఖాస్తుదారులకు కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు ఐఎస్ రమేశ్, టీడీవీ ప్రసాద్, కే.లక్ష్మికాంతారావు, జయలక్ష్మి, అనిత, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ సతీశ్ అరోరా, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు ఆహ్వానం

దుండిగల్, ఫిబ్రవరి 12: ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన పలు సంఘాల ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు స్థానిక సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. అనంతరం పలువురు తమ శుభకార్యాల్లో పాల్గొనాలని ఆహ్వానపత్రికలు అందజేశారు. కార్యక్రమంలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, మల్లంపేట్ కౌన్సిలర్ మాదాసు వెంకటేశ్, నేతలు శీల వీరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఈతో మార్కెటింగ్‌పై అవగాహన

ముగింపు అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎంఎస్‌ఎంఈ అదనపు డెవలప్‌మెంట్ కమిషనర్ డి.చంద్ర శేఖర్

బాలానగర్, ఫిబ్రవరి 12: వ్యాపార అవకాశాలు, మార్కెటింగ్ అనుసంధానాలను పెంపొందించుకోవడానికి ఎంఎస్‌ఎంఈ ఎంతగానో దోహదపడుతుందని ఎంఎస్‌ఎంఈ అదనపు డెవలప్‌మెంట్ కమిషనర్ డి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్‌ఎంఈలో గత ఐదు రోజులుగా నిర్వహించిన అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అదనపు డెవలప్‌మెంట్ కమిషనర్ డి.చంద్రశేఖర్, ఫారిన్ ట్రేడ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ పున్నన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కొత్తగా పారిశ్రామిక రంగంలో అడుగుపెట్టిన నూతన పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ మార్కెటింగ్‌పై అవగాహన ఎంతో అవసరం ఉంటుందన్నారు. మార్కెటింగ్ చేయడంలో మెలకువలు నేర్చుకుంటే లాభాలు ఉంటాయని అన్నారు. పారిశ్రామిక రంగంలో రాణించాలంటే ఎగుమతులు, దిగుమతులపై పూర్తి అవగాహన ఎంతో అవసరం ఉందన్నారు. నూతన పారిశ్రామిక వేత్తలకు ఎంఎస్‌ఎంఈ అండగా నిలుస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసం ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వశాఖ పని చేస్తుందన్నారు. పీఎంఈజీపీ, సీజీటీఎంఎస్‌ఈ, సీఎల్‌సీఎస్‌ఎస్ వంటి ఆర్థిక సహాయ పథకాలు, ఈఎస్‌డీపీ, ఎండీపీ శిక్షణ తరగతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ అసిస్టెంట్ డైరక్టర్ ఎంవీ సుధీర్‌కుమార్, నూతన పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి గజ్జ పూజ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12: జీడిమెట్ల 132 డివిజన్ పరిధి వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కూచిపూడి నృత్య గజ్జ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి నాట్య విశ్వగురువు తేజస్విని చిన్నారులకు నూతన గజ్జెలను అందించి మొదటి రోజున ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, క్షేత్రమని, తల్లిదండ్రులు శివమల్లిక, వేణు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

కుట్టుమిషన్ శిక్షణ పూర్తయిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్, ఫిబ్రవరి 12: మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆసక్తిగల రంగాల్లో రాణిస్తూ.. ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. డివిజన్ పరిధి పర్వత్‌నగర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఖార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో మూడునెలల శిక్షణ పూర్తయిన మహిళలకు సోమవారం కార్పొరేటర్ సర్టిఫికెట్లను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఖార్డుస్వచ్ఛంద సంస్థ భవిషత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహెద్ షరీఫ్ బాబా, శ్రీనివాస్‌యాదవ్, కొండయ్య, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, పర్వీన్ సుల్తానా, రేవతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీని అందిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నేతలు జగదీశ్వర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ/ మియాపూర్, ఫిబ్రవరి 12 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు అన్నారు. కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్‌కు చెందిన జి.శ్రీనివాస్‌రెడ్డి ప్రమాదంతో వైద్యశాలలో చేరగా వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.1.25 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌వోసీని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు అండగా, కష్టకాలంలో చేయూతనందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు శివ, ఆంజనేయులు, ఎల్లారెడ్డి, సులోచన, శ్యాంసుందర్ రావు తదితరులున్నారు.

మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీ కాలనీలో సివరేజ్ పైపులైన్ పనుల శంకుస్థాపలో కార్పొరేటర్ శ్రీనివాస్ రావు, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12 : మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో సివరేజ్ పైపులైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్ల తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాలనీలో చేపట్టిన సివరేజ్ పైపులైన్ పనులతో మురుగునీటి సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలున్నారు.

కార్మికులకు అండగా ఉంటా

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12 : పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ పారిశ్రామిక వాడలోని ఓ కంపెనీలో రహీమ్ బాషా, ఎస్.కె.బాషా పనిచేసి మానేశారు. యాజమాన్యం వారికి రావాల్సిన జీతం డబ్బులు ఇవ్వడానికి నిరాకరించగా కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించారు. యాజమాన్యంతో మాట్లాడి వారికి రావాల్సిన రూ.50 వేలు జీతం డబ్బులను ఇప్పించాడు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మనోజ్‌కుమార్, అనీల్‌కుమార్, సుదర్శన్, జగన్ తదితరులున్నారు.

సెల్లార్ నిర్మాణ పనులను నిలిపేయండి

హైదర్‌నగర్ డివిజన్ గౌతమినగర్‌లో ప్రణీత్ నిర్మాణ సంస్థ సెల్లార్ తవ్వకంతో కూలిపోయిన సెంట్రల్ డ్రైనేజీ ప్రాంతాన్ని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జేఎన్‌టీయూ నుంచి తగు అనుమతులు వచ్చే వరకు సెల్లార్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపేయాలని పేర్కొన్నారు. కూలిపోయిన డ్రైనేజీ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలని తాము అండగా నిలుస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

– మియాపూర్, ఫిబ్రవరి 12

ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు సేవలు మరువలేనివి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12 : వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాస్‌రావు అకాలమరణం బాధకరమని ఆయన అందించిన సేవలు మరువలేనివని వైస్ చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని ఐఎస్‌టీ బిల్డింగ్‌లో ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. వర్సిటీలో ప్రొఫెసర్‌గా శ్రీనివాస్‌రావు అందించిన సేవలు గొప్పవని.. ఆయనను కోల్పోవడం తీరని లోటన్నారు. కార్యక్రమంలో మాజీ రెక్టార్ గోవర్ధన్, ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డి, ఈసీఈ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ రజని, ప్రొఫెసర్లు, విద్యార్థులు ఉన్నారు.

చిత్రపటానికి పూలతో నివాళులర్పిస్తున్న వీసీ కట్టా నర్సింహారెడ్డి

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో.. మరణాలు

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 12 : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల దేశంలో యేటా రెండు లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని.. ప్రతి పౌరుడు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నియామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు సరదాకోసం వాహనాలతో రోడ్లపైకి వెళ్తారని డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, సరైన శిక్షణ లేకపోవడం వల్ల వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశముందన్నారు. సరదాకోసం బైక్ తీస్తే తీవ్ర సంఘటనలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ నాగేశ్, ఎస్సై శేఖర్, నిషా, కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, వైస్ ప్రిన్సిపాల్ భవానీ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణి, రవికుమార్, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ప్రజావాణి ఫిర్యాదులపై సంబంధిత విభాగాల అధికారులు తక్షణమే స్పందించాలని చందానగర్ డీసీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం ఇక్కడి కార్యాలయంలో కొనసాగిన ప్రజావాణిలో పలు అక్రమ నిర్మాణాలు, చెరువు స్థలాల్లో నిర్మాణాలపై పలువురు ప్రజలు ఫిర్యాదులు అందించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులపై పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్ అధికారులతో డీసీ సమీక్షించారు. చెరువు స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వొద్దని, క్షేత్రస్థాయిలో తగు విచారణ అనంతరమే మంజూరు చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏసీపీ రాజకుమార్, వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, ఈఈ శ్రీకాంతిని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్ , ఫిబ్రవరి 12

గాలిపోచమ్మ ఆలయాన్ని నిర్మించండి

దుండిగల్, ఫిబ్రవరి 12: సూరారం గ్రామ పరిధిలో గాలిపోచమ్మ దేవాలయం నిర్మించాల్సిన బాధ్యత గ్రామస్తులదేనని అమ్మవారు పేర్కొన్నారు. సూరారం కట్టమైసమ్మ, రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం మూడో రోజున ఆలయ ప్రాంగణంలో రంగం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన

భవిష్యవాణి వినిపించిన అమ్మవారు

రాజేశ్ అమ్మవార్ల తరపున భవిష్యవాణి వినిపించారు. ఈ సందర్భంగా గాలిపోచమ్మ దేవాలయం నిర్మించాలని.. అమ్మవారు ఆలయానికి సంబంధించిన వివాదాలు ఏమైనా ఉంటే తానే చూసుకుంటానన్నారు. ఈ ఏడాది వర్షాలు అంతంత మాత్రంగానే కురుస్తాయన్నారు. అనంతరం సూరారం గ్రామం నుంచి పోతరాజుల విన్యాసాలతో నిర్వహించిన ఫలహారబండి ఊరేగింపు వైభవంగా జరిగింది. వేడుకల్లో దేవస్థాన కమిటీ ప్రతినిధులతో పాటు భక్తులు, సూరారం పుర ప్రముఖులు పాల్గొన్నారు.

గోవులను రక్షించుకుందాం..

మియాపూర్, ఫిబ్రవరి 12: ఆవు పాలు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని అఖిల భారత గోసేవ ఫౌండేషన్ నిర్వాహకులు బాలకృష్ణ గురుస్వామి తెలిపారు. నానాటికీ అంతరిస్తున్న గోవులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఆల్విన్ కాలనీ డివిజన్ జయనగర్‌లో స్వదేశీ నేచురల్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో ఆవు పాల పార్టీని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై వడ్డేకృషితో కలిసి ప్రారంభించారు.



అక్రమ నిర్మాణం.. ఫిర్యాదు

మాదాపూర్, ఫిబ్రవరి 12: కాంగ్రెస్ హయాంలో కబ్జా రాయుళ్ల ఆగడాలు పెరిగి పోయాయని, అధికారులు సైతం ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్‌ఎస్ శేరిలింగంపల్లి ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని బచ్చుకుంట వాకింగ్ ట్రాక్‌ను ఆనుకొని బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు.

ఆస్తి పన్ను వడ్డీ మాఫీ చేయాలి

మాదాపూర్, ఫిబ్రవరి 12: ఆస్తి పన్నుపై వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలని హఫీజ్‌పేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ అనూష మహేశ్ యాదవ్ అన్నారు. సోమవారం జీహెచ్‌ఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్‌ను కలిసి ఆస్తి పన్నుపై వడ్డీని మాఫీ చేసేలా కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE TANDUR AT: TANDUR
O.S. 258 of 2023

Between:
Sonki Bai & Others ...Plaintiff
And
M.Gopala Krishna Rao & Another. ...Defendants

To,
Vegesna Vamshi Krishna S/o V. Naga Ranga Raju, Aged about 36 Yrs, Occ:Business, R/o Flat No. 301, S.R. Residency, Amar Co-Operative Society, Madhapur, Hyderabad, T.S.
Defendant No.2

Take Notice that my client Smt. Sonki Bai & Others filed the above suit in O.S. 258/2023 which is Pending before the Hon'ble Junior Civil Judge Tandur, Vikarabad District. At Tandur & this case my client Sought the relief for declaration of title, rectification of Revenue Records and perpetual injunction in Respect of of Suit land i.e Sy.No.328. Extent 3-00 Acrs. Situated at Tattepally Village, Peddemul Mandal, Vikarabad District.
In the above said suit you are arrayed as defendant no.2. The above said suit is posted on 15/2/2024 at 10.30 a.m. before the above said court for your appearance. Hence your are required to appeal on the above said date & Time either in person or through an advocate duly authorised by you. Hence, This notice.

// BY ORDER OF THE COURT//
Sd/- NARENDER SINGH, Advocate
Ayyappa Nagar, Tandur, Vikarabad Dist- 501141. T.S.
Cell: 9666624204, 8555805991

మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

బహదూర్‌పల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

దుండిగల్, ఫిబ్రవరి 12: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తెలిపారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పల్లి, బౌరంపేట్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. బహదూర్‌పల్లి 13వ వార్డులో రూ.40లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, రూ.24లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 15వ వార్డులో రూ.12లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు. 19వ వార్డు, బౌరంపేట్‌లో రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుండిగల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతుల కల్పించడేడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

జాతర మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానం...

బౌరంపేట్‌లోని దాసాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.